News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK చంద్ర కాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :311 | ఖమ్మం | బుధవారం, డిసెంబర్ 25, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## అదానీ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేం..

- అదానీ పెట్టుబడులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- పెట్టుబడులను ఒక్క సంతకంతో రద్దు చేయలేమన్న సీఎం
- చైనా 2 వేల కిలోమీటర్ల భారత్ భూభాగాన్ని ఆక్రమించిందన్న సీఎం
- మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్న రేవంత్ రెడ్డి



తెలంగాణలో అదానీ పెట్టుబడుల ఒప్పందాల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేమన్నారు. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఒక్క సంతకంతో రద్దు చేసే పరిస్థితి ఉండదన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు. చైనా రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై మాట్లాడేందుకు ఎవరికీ ధైర్యం చాలడం లేదన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక భారత్ చాలా భూభాగాన్ని కోల్పోయిందని

వివరాలు 2లో..



# ఇందిరమ్మ ఇండ్లకు గ్రీన్ చానల్

### వెంట వెంటనే నిధుల మంజూరు

నిరుపేదలకే తొలి ప్రాధాన్యం
20 లక్షల ఇందిరమ్మ ఇండ్లే టార్గెట్
అవినీతి లేకుండా గృహాలు నిర్మించాలె
లబ్ధిదారుల గుర్తింపులో చిన్న తప్పు జరిగినా కఠిన చర్యలు
పదేండ్లలో హౌసింగ్ సెక్టార్ నిర్వీర్యం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టాలని టార్గెట్ గా పెట్టుకున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అవినీతి లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు పొంగులేటి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. పదేండ్లలో హౌసింగ్ సెక్టార్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు అని అన్నారు.

వివరాలు 2లో..

## పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తాం



రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన

వివరాలు 2లో..

## ఈ చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి



- విజయవాడలో సదస్సు... హాజరైన నాదెండ్ల
- చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉందని వెల్లడి
- గ్రామ, పట్టణ స్థాయిల్లో విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచన

వివరాలు 2లో..

## మళ్లీ ఎప్పుడు పిలిస్తే అపుడు విచారణకు రావాలె..

### పీఎస్ నుంచి ఇంటికెళ్లిన అల్లు అర్జున్



- చిక్కడపల్లి పీఎస్ లో బన్నీని విచారించిన పోలీసులు
- ముగిసిన విచారణ
- తమకు అందుబాటులో ఉండాలన్న పోలీసులు
- విచారణకు సహకరిస్తానన్న అల్లు అర్జున్

విచారణ అనంతరం చిక్కడ పల్లి పీఎస్ నుంచి అల్లు అర్జున్ ఇంటికెళ్లిపోయారు. ఎవరితో మాట్లాడకుండానే కారు లో ఇంటికెళ్లారు. బందోబస్తుతో మధ్య ఇంటికి తీసుకెళ్లారు పోలీసులు. మరోసారి విచారణకు రావాలని అల్లు అర్జున్ కు చెప్పారు. ఎప్పుడు రావాలనేది

వివరాలు 2లో..

## ఐపీఎస్ అధికారి సంజయ్‌పై ఏసీబీ కేసు

- అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, యాప్ అభివృద్ధి, నిర్వహణలో నిధుల దుర్వినియోగం
- ఎస్సీ, ఎస్టీలకు అవగాహన సదస్సుల పేరిట దోపిడీ
- నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు
- సౌత్రికా టెక్నాలజీస్, క్రిత్వ్యాప్ ఇన్‌ఫ్రాకు అనుచిత లబ్ధి



సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదైంది. వైకాపా ప్రభుత్వంలో అగ్నిమాపక శాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన సంజయ్.. ఆ హోదాలను అడ్డుపెట్టుకుని రూ.1.75 కోట్ల మేర నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఏసీబీ పేర్కొంది. అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రాలను (ఎన్‌వోసీ) ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రాకు, సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్

వివరాలు 2లో..

## సీఎం సూచనల మేరకు నిర్ణయాలు తీసుకున్నాం

- తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం
- దాదాపు 6 గంటల పాటు సాగిన సమావేశం
- సమావేశం వివరాలను మీడియాకు వివరించిన బీఆర్ నాయుడు

వివరాలు 2లో..



## అంబేద్కర్‌ను మానసిక క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే

- అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీయే అవమానించిందన్న బీజేపీ ఎంపీ
- ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగుపెట్టనీయలేదంటూ ఆరోపణ
- రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఏపీ బీజేపీ అధ్యక్షురాలు

వివరాలు 2లో..



## వారు పడుతున్న ఇబ్బందిని రేవంత్ రెడ్డి, నేను గమనిస్తున్నాం

- సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల బిల్లులను విడుదల చేయాలనుకుంటున్నామని వెల్లడి
- పెండింగ్ నిధులపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య
- రూ.10 లక్షల లోపు ఉన్న వాటిని తొలుత విడుదల చేయాలనుకుంటున్నట్లు వెల్లడి



సర్పంచ్‌లు (మాజీ), స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను గమనిస్తున్నామని,

వివరాలు 2లో..

## కేసీఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట




- మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగుబాటు కేసు
- విచారణ కోసం కేసీఆర్, హరీశ్‌రావుకు భూపాలపల్లి జిల్లా కోర్టు ఆదేశాలు
- జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆ ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు

వివరాలు 2లో..

## కూటమి ప్రభుత్వం ఏం సాధించిందని కార్పొరేటర్లు టీడీపీలోకి వెళుతున్నారు?

- కడప కార్పొరేటర్లతో జగన్ భేటీ
- ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా
- భవిష్యత్తులో మనందరికీ మంచి రోజులు వస్తాయని వ్యాఖ్య



వైసీపీకి చెందిన కడప మున్సిపల్ కార్పొరేటర్లతో ఆ పార్టీ అధినేత జగన్ ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇడుపులపాయలో జరిగిన ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ... ఇటీవల పార్టీ మారిన కార్పొరేటర్లను వారి విజ్ఞతకే వదిలేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏం సాధించిందని కార్పొరేటర్లు టీడీపీలోకి వెళుతున్నారని ప్రశ్నించారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని... సమస్యలు ఉంటే కడప

వివరాలు 2లో..

# వచ్చే 4 ఏండ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు టార్గెట్..

అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..పేద వాళ్లకు మంచి చేకూరేలా మీరు పని చేయాలి. ఇటీవల ప్రభుత్వం చేపట్టింది సర్వే కాదు.. ఎలిజబులిటీ ఆఫ్ ఇందిరమ్మ ఇల్లు..పరిశీలన.. దరఖాస్తుదారుడు ఇచ్చిన వివరాలు నిజమా కాదా అనేది పూర్తి బాధ్యత అధికారులదే. నిరుపేద వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తాం. పాత కాంట్రాక్టర్ అనుకూలంగా ఉంటే వాళ్ళతో నిర్మాణం చేపిద్దాం. లేదంటే లబ్ధిదారులను గుర్తించి వారు నిర్మాణం చేసుకుంట అంటే నిధులు మంజూరు చేస్తాం. లబ్ధి దారులను గుర్తించడంలో చిన్న తప్పు జరిగినా కఠిన చర్యలు. గతంలో స్లాబ్ వేసి 3 సంవత్సరాలు గడిచినా లబ్ధి దారులకు నిధులు మంజూరు కాలేదు. అలాంటి వాటికి వెంటనే నిధులు మంజూరు చేయాలి. డబుల్ బెడ్ రూమ్ టవర్స్ విషయంలో పూర్తికాని వాటిని వెంటనే పూర్తి చేయాలి. పూర్తి చేయడానికి మరోసారి కాంట్రాక్టర్ కు అవకాశం. పాత రేట్ల ప్రకారం కాంట్రాక్టర్ ముందుకు రాకపోతే కాంట్రాక్ట్ క్లోజ్ చేయాలి. గ్రీన్ ఛానెల్ ద్వారా డబ్బులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఐపీఎస్ అధికారి సంజయ్‌పై ఏసీబీ కేసు

- మొదటి పేజి తరువాయి

టెక్నాలజీస్‌కు నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టిన సంజయ్... ఆ రెండు సంస్థలకు మోసపూరితంగా బిల్లులు చెల్లించి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారని తేల్చింది.
అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఏ) రెడ్‌విత్ 13(2), సెక్షన్ 7తో పాటు ఐపీసీలోని 409 (నేరపూరిత విశ్వాసఘాతుకం), 420 (మోసం), 477ఏ (ఫాల్సిఫికేషన్ ఆఫ్ ఎకౌంట్స్), 120బీ (నేరపూరిత కుట్ర) సెక్షన్ల కింద అభియోగాలు మోపింది. సంజయ్‌ను (ఏ1)గా, సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌ను (ఏ2)గా, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను (ఏ3)గా చేర్చింది. వీరితో పాటు మరికొందర్ని నిందితులుగా పేర్కొంది. దర్యాప్తులోని అంశాల ఆధారంగా మరికొందర్ని నిందితులుగా చేర్చనుంది. ఎఫ్ఐఆర్, ఏసీబీ ప్రాథమిక విచారణ నివేదికలోని ప్రధాన అంశాలివి.

**పనులు జరగకుండానే రూ.59.93 లక్షల చెల్లింపు**

అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టు టెండర్ల ప్రక్రియలో సంజయ్ నిబంధనలు ఉల్లంఘించారు. సౌత్రికా టెక్నాలజీస్‌కు టెండరు కట్టబెట్టారు. 2023 ఫిబ్రవరి 15న ఒప్పందం కుదరగా.. పనులేవీ జరగకపోయినా వారంలోనే.. అంటే 2023 ఫిబ్రవరి 22న ఆ సంస్థకు మోసపూరితంగా రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. దీని కోసం అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు.
టెండరు నిబంధనల ప్రకారం.. సౌత్రిక టెక్నాలజీస్ అగ్ని-ఎన్‌వోసీ వెబ్‌సైట్, యాప్ కార్యకలాపాలు ప్రారంభించి, ట్యాబ్‌లన్నీ సరఫరా చేస్తే 50%, శాఖాపరమైన అంతర్గత సమీక్ష కమిటీ నివేదిక అందిస్తే 25%, సెక్యూరిటీ ఆడిట్ పూర్తిచేశాక 20% బిల్లులు చెల్లించాలి. మిగతా 5 శాతాన్ని ఏడాదికోసారి చొప్పున ఐదేళ్లలో చెల్లించాలి. నిర్వహణ ఛార్జీలను మూడు నెలలకోసారి ఇవ్వాలి.
ఈ నిబంధనలన్నింటినీ సంజయ్ గాలికొదిలేశారు. పనుల పురోగతి పరిశీలించకుండానే ఆఘమేఘాలపై ఆ సంస్థకు నిధులు చెల్లించేశారు. 50% పనులు పూర్తిచేసినట్లు సంస్థ సమర్పించిన తప్పుడు నివేదికల్ని ఆమోదించి బిల్లులు ఇచ్చేశారు. వాస్తవంగా ఎంత పని జరిగిందో పరిశీలించలేదు. ఈ బిల్లులు చెల్లించాలంటూ సంజయ్ సంబంధిత అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ సంస్థతో కుమ్మక్కయ్యారు.
అగ్నిమాపక శాఖాధికారుల కోసమంటూ ఒక్కో ల్యాప్‌టాప్, ఐపాడ్‌కు రూ.1.78 లక్షలు వెచ్చించి 10 పరికరాలను సౌత్రిక టెక్నాలజీస్ నుంచి సంజయ్ కొనుగోలు చేశారు. అధిక ధరలు వెచ్చించారు. టెండర్లు, కాంపిటీటివ్ బిడ్లు లేకుండానే ఆ సంస్థకు సరఫరా ఆర్డర్లు ఇచ్చేశారు. కనీసం బిల్లులూ సమర్పించలేదు. దీనిలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయి.

**సంజయ్ అక్రమాల్ని నిగ్గుతేల్చిన విజిలెన్స్**

సంజయ్‌పై అందిన ఫిర్యాదులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం లోతుగా విచారణ జరిపి.. ఇటీవల ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్రప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. సంజయ్‌ను సస్పెండ్ చేసింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద సాధారణ పరిపాలన శాఖ అనుమతి తీసుకున్న ఏసీబీ ఎట్టకేలకు సంజయ్‌పై కేసు నమోదుచేసింది.

**దళిత, గిరిజనులకు అవగాహన సదస్సుల పేరిట రూ.1.15 కోట్ల దోపిడీ**

సీఐడీ విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వహించిన సంజయ్ ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కోసమంటూ షార్ట్ టెండర్లు పిలిచారు.
దీనిలోనూ సౌత్రికా టెక్నాలజీస్, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌తో పాటు మరో సంస్థ పాల్గొంది. క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌ను ఎల్-1గా ఎంపిక చేసి, కాంట్రాక్టు కట్టబెట్టారు. ఈ టెండర్ల ప్రక్రియను పూర్తిగా మానిపులేట్ చేశారు. ఆ సంస్థతో కుమ్మక్కయ్యారు.
క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌తో ఒప్పందం జరిగిన వారం రోజుల్లోనే ఎస్సీల కోసం సదస్సుల నిర్వహణకు రూ.59.52 లక్షలు, ఎస్టీల కోసం సదస్సుల నిర్వహణకు రూ.59.51 లక్షల చొప్పున ఆ సంస్థకు మోసపూరితంగా మొత్తం రూ.1.19 కోట్ల బిల్లు చెల్లించారు.
ఫ్లాట్ నంబర్ 601, లలితాంజలి అపార్ట్‌మెంట్, ద్వారకాపురి కాలనీ, హైదరాబాద్‌లోని చిరునామాలో క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ అనే సంస్థ ఉన్నట్లు రికార్డుల్లో చూపించారు. కానీ ఆ చిరునామాలో ఆ కంపెనీయే లేదు.
ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సులను సీఐడీ ప్రాంతీయ కార్యాలయాల్లో ఎక్కడికక్కడ నిర్వహించారు. వాటి నిర్వహణలో క్రిత్వ్యాప్ ప్రమేయమే లేదు. కానీ ఆ సంస్థకు మోసపూరితంగా సంజయ్ బిల్లులు చెల్లించారు.

## అదానీ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేం..

- మొదటి పేజి తరువాయి

ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్నారు. మణిపూర్ అంశంలో భారత్ బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. భారత్ కోల్పోయిన భూమి, మణిపూర్ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.
ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిమాణ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకు రావాలని కోరారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో యాదవరెడ్డి 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని రాశారన్నారు.

## వారు పడుతున్న ఇబ్బందిని రేవంత్ రెడ్డి, నేను గమనిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

అందుకే నిధులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల (మాజీ) పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని భావిస్తున్నామన్నారు. అయితే ఈ నిధుల విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.1,300 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఇందులో రూ.10 లక్షల లోపు బకాయిల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉందన్నారు. తొలుత ఈ బిల్లులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వారి బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు.

## పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తాం

- మొదటి పేజి తరువాయి

సీతక్క.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింది ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు.
రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క పై విధంగా కామెంట్స్ చేశారు.

## ఈ చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి

వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఏపీ ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన లేదన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు ఈ చట్టంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం ఇతివృత్తంగా తీసుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసినప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు అ పరిస్థితి లేదని అన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏం సాధించిందని కార్పొరేటర్లు టీడీపీలోకి వెలుతున్నారు?

- మొదటి పేజి తరువాయి

ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి
దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో తాను కూడా 16 నెలలు జైల్లో ఉన్నానని... తన బెయిల్ కోసం తన భార్య ఎంతో ఇబ్బంది పడిందని జగన్ చెప్పారు. తాను పడ్డ బాధలు ఈ ప్రపంచంలో ఇంకెవరూ పడి ఉండరని అన్నారు. ఎవరూ పార్టీ మారాల్సిన అవసరం లేదని... తాను మళ్లీ సీఎం అయితే మీ ఇంట్లో కుటుంబ సభ్యుడు సీఎం అయినట్టేనని చెప్పారు. భవిష్యత్తులో మనందరికీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఆ తర్వాత కార్పొరేటర్లతో వేర్వేరుగా మాట్లాడారు.

## సీఎం సూచనల మేరకు నిర్ణయాలు తీసుకున్నాం

తిరుమల అన్నమయ్య భవన్ లో 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. పాలకమండలి నిర్ణయాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు. సాధారణ భక్తులకు తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తు చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే పలు విదేశీ కంపెనీల డెమోలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇవాళ కూడా రెండు కంపెనీల ప్రజంటేషన్ ను పరిశీలించామని, మిగతా కంపెనీల కాన్సెప్టులను కూడా పరిశీలించి మరో రెండు మూడు నెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలు చేస్తామని బీఆర్ నాయుడు వివరించారు.
ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

**ఆ నిర్ణయాలు ఇవే...**

ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం
టీటీడీ నిర్వహణలో ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి లేఖ పంపాలని నిర్ణయం. జాతీయ స్థాయి హోదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా సేవలు.
టీటీడీ వైద్య విభాగంలో అవసరం మేరకు సిబ్బందిని నియమించుకోవాలని నిర్ణయం
అన్నప్రసాదం విభాగంలో 258 మందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని నిర్ణయం
ప్రముఖ బ్రాండెడ్ హోటళ్ల యాజమాన్యాలకు తిరుమలలో క్యాంటీన్ టెండర్లు
టెండర్ నియమావళి మార్చి ప్రముఖ హోటళ్లకు కాంట్రాక్టు అప్పగించాలని నిర్ణయం
భక్తుల ఆరోగ్య రీత్యా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రారంభం
ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులతో నిత్యం తిరుమలలోని ప్రైవేటు హోటళ్లలో ఆహార పదార్థాల తనిఖీలు
తిరుపతిలోని కంచి కామకోఠి పీఠం వారి సంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యా దాన ట్రస్టు ద్వారా రూ.2 కోట్ల నిధుల మంజూరుకు నిర్ణయం
6 టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణానికి రూ.3.36 కోట్ల నిధులు మంజూరు
ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సేవలను ఉపయోగించుకోవాలని, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం
ముంబయిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మాణానికి కేటాయించిన స్థలం లీజు ధర రూ.20 కోట్ల నుంచి తగ్గించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపాలని నిర్ణయం

## మళ్లీ ఎప్పుడు పిలిస్తే అపుడు విచారణకు రావాలె..

- మొదటి పేజి తరువాయి

త్వరలో చెబుతామన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో దాదాపు 4 గంటల పాటు అల్లు అర్జున్ ను చిక్కడపల్లి పీఎస్ లో పోలీసులు విచారించారు. డిసెంబర్ 21న రాత్రి అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పైనే పోలీసులు ఎక్కువగా ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. దాదాపు 20 ప్రశ్నలకు అల్లు అర్జున్ స్టేట్ మెంట్ ను పోలీసులు రికార్డ్ చేశారు. విచారణలో అల్లు అర్జున్ చాల ప్రశ్నలకు మౌనంగా ఉన్నారు. కొన్ని ప్రశ్నలకు తెల్వదని చెప్పినట్లు తెలుస్తోందిసంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఒకరు మృతి చెందగా..మరొకరికి గాయాలైన సంగతి తెలిసిందే . ఈ ఘటనలో ప్రధాన నిందితుడు బౌన్సర్ ఆంటోనీని చిక్కడ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళా తొక్కిసలాటకు ప్రధాన కారకుడిగా ఆంటోనీని గుర్తించిన పోలీసులు డిసెంబర్ 23న అరెస్ట్ చేశారు. సినిమా ఈవెంట్ లు ఎక్కడ జరిగినా బౌన్సర్లకు ఆర్గనైజర్ గా పనిచేస్తుంటాడు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన సమయంలో కూడా ఆంటోని బన్నీకి సెక్యూరిటీగానే ఉన్నాడు. కాసేపట్లో ఆంటోనిని సంధ్య థియేటర్ కు తీసుకెళ్ళనున్నారు పోలీసులు.

## అంబేద్కర్‌ను మానసిక క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని, మంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై బీజేపీ, హస్తం పార్టీలు పరస్పర విమర్శలు
గుప్పించుకుంటు న్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. బీఆర్ అంబేద్కర్‌ను రెండు పర్యాయాలు ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగు పెట్టనీయకుండా కాంగ్రెస్ పార్టీయే ఆయనను మానసిక క్షోభకు గురిచేసిందని పురందేశ్వరి ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాతను తీవ్రంగా అవమానించారని ఆమె మండిపడ్డారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న పార్టీ బీజేపీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పురందేశ్వరి అన్నారు. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు 'భారతరత్న' అవార్డ్ ప్రకటించామని ఆమె ప్రస్తావించారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై స్పందించిన పురందేశ్వరి ... థియేటర్ వద్ద మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలన్నారు. ఏపీలో 25 లక్షలకు పైగా బీజేపీ సభ్యత్వాలు నమోదవుతున్నాయని ఆమె వెల్లడిం చారు. రాజమహేంద్రవరంలో మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు.

## కేసీఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విషయంలో విచారణకు హాజరు కావాలంటూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగా లేవని న్యాయమూర్తి పేర్కొన్నారు. బ్యారేజీ కుంగుబాటుకు కేసీఆర్, హరీశ్‌రావు కారణమంటూ జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ అంశంలో జిల్లా కోర్టుకు విచారణ పరిధి లేదని కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా ఇంతకుముందు హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయవాది గుర్తు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది.

## పీసా చట్టం గిరిజనులకు వరం.

● ఈఓ మహేష్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,** బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ కార్యాలయంలో గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన పీసా చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని సారపాక పంచాయతీ ఈవో మహేష్ మంగళవారం పీసా డే సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గిరిజనులకు పీసా ప్రత్యేక చట్టం వరంగా మారిందన్నారు. ఈ చట్టం వారి తలరాతలను మార్చిందని తెలిపారు. గిరిజనుల సంస్కృతిక, సంప్రదాయాలకు అనుగుణంగా, వారి అభివృద్ధికి దోహదపడేలా పీసా చట్టాన్ని రూపొదించిందన్నారు. కార్యక్రమంలో..గిరిజనులు గ్రామ పెద్దలు అన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ పై అమిత్ షా వాక్యాలు రాజ్యాంగ విరుద్ధం.

● అమిత్ షాను బర్తరఫ్ చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యల ను ఖండించాలని సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ పార్లమెంట్లో అమిత్ షా ఇష్టాను సారంగా మాట్లాడారని ఆయన వైఖరి రాజ్యాంగ విరుద్ధమని ఆయన వెంటనే భర్తురాఫ్ చేయాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలన అమిత్ షా హోం మంత్రి అయ్యారని దేశంలో కులం మతం ప్రాంతం ఆధారంగా సమాజ మనగూడ ఉండకూడదు అని అంబేద్కర్ భావించారని ఆ మేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని రాజకీయాల కోసం ఎదిగి ఏది పడితే అది రాజ్యాంగ సభలో అమిత్ షా మాట్లాడడం ఆయన అహంకారాని కి నిదర్శనమని అంబేద్కర్ పేరు ఫ్యాషన్ కాదని అది సమానత్వం స్వాతంత్రం సామాజిక మార్పుకు ప్రతికాని బిజెపి ప్రభుత్వం వచ్చాక అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని దాని ఆనవాళ్లు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులు మైనార్టీలు ప్రశ్నించే వారిని అణచివేస్తూ హిందుత్వ విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు ఎన్నికల ముందు అంబేద్కర్ జపం చేసి అధికారం లో వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తకుండా చెప్పడం సిగ్గుచేటని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలు ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు రాబోయే కాలంలో దళితులు బహుజనులు మైనార్టీలు ప్రశ్నించేవారు ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు అంబేద్కర్ అవమానిస్తే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం నరేష్ పొడుపు కంటి సమ్మక్క అమర్ బాలాజీ షారోను సూరమ్మ చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ అయ్యప్పస్వామి మహాపడిపూజ లో పాల్గొన్న కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,**

పాత పాల్వంచలో సోమవారం రాత్రి నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేసారు.

పాత పాల్వంచలోని రజక సంఘం ఆధ్వర్యంలో 30 మంది స్వాములు నిర్వహించిన పడిపూజల్లో భజనా కార్యక్రమాలు జరిగాయి. పాల్వంచ పట్టణానికి చెందిన స్వాములు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి అభిషేకాలు, పూజలు చేశారు.

ఈ సందర్భంగా కొత్వాల తోపాటు, దేవస్థానం ట్రస్ట్ సభ్యులను, గురుస్వాములను సన్మానించారు.

ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు ముదిగొండ వెంకన్న, అమరాబాదుల సీతయ్య, నల్లగట్ల నవీన్, కొమ్రరాజు బ్రహ్మం, దేవాలయం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలి.





● డబల్ బెడ్ రూమ్ కేటాయింపులపై హైకోర్టులో పూనెం ప్రదీప్ కుమార్ ఫిర్యాదు.
● నిబంధనలు పాటించలేదన్న హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి.
● సోమవారం ముగిసిన వాదనలు.
● ఇష్టం వచ్చిన కేటాయింపులు చెల్లవు.
● హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 24,** భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల పై సోమవారం ఉదయం హైకోర్టులో వాదనలు జరిగాయి. ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది పివి కృష్ణమాచారి తన వాదనలు వినిపించారు. గతంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఆ లిస్టును కాదని మళ్లీ కొత్తగా లిస్టు తయారుచేసి గ్రామసభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇది చట్ట విరుద్ధమని, దీనివలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వాదనలు విన్న న్యాయమూర్తి

డబుల్ బెడ్ రూమ్ పథకంలో లబ్ధిదారులను పిసా చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలని అందులో రిట్ పిటిషనర్లకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్, తహసిల్దార్, గ్రామ పంచాయతీ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పట్టణంలో రెండవ విడతగా ప్రభుత్వం 250 ఇండ్లు కేటాయించగా 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం పూర్తయింది. అందుకుగాను 2023 వ సంవత్సరంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి భద్రాచలం తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు విచారణ చేసి 150 మంది లబ్ధిదారులను ఫైనల్ లిస్ట్ తయారు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి నివేదించారు. తహసిల్దార్ భద్రాచలం ప్రొసీడింగ్స్, ఆర్ సీ నెంబర్ :. సీ/124/2023. తేదీ 05-06-2023 ను అమలు చేయ కపోవడం ద్వారా తమకు అన్యాయం జరిగిందంటూ రిట్ పిటిషనర్స్ పూనెం ప్రదీప్ కుమార్, బచ్చల మల్లేశ్వరరావు, పాతులూరి కవిత, పసుపులేటి చాముండేశ్వరి, సున్నం మంజుల ఇంకా 145 మంది లబ్ధిదారులను కలిపి ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా సుమారు సంవత్సరనర రోజుల నుండి ఎప్పటికప్పుడు మీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు ఇస్తామని చెబుతూ రాజకీయ ఒత్తిడిల వలన మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వలేదు. రాజకీయ స్వార్థంతో మరల కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి రహస్యంగా వారికి ఇండ్లను అప్పజెప్పే పనిలో అధికారులు ప్రయత్నిస్తుండగా సదరు రిట్ పిటిషన్ దారులు పూనెం ప్రదీప్ కుమార్ ఇతరులు హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యూ పి నెంబర్ 35983/2024 ను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు విచారణకు రావడం జరిగింది. న్యాయమూర్తి

పిటిషనర్ల వాదనతో పాటు ప్రభుత్వ తరపు గవర్నమెంట్ ప్లీడర్ (జిపి రెవిన్యూ) వాదనలు విని మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మరో కారణంతో గ్రామ సభ నిర్వహించకుండా మరల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, పిసా గ్రామ సభ నిర్వహించి గ్రామసభ మెజార్టీ తీర్మానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని, చట్ట పరిధిలో చేయాల్సిన పనిని ఇష్టం వచ్చినట్లు చేయడం కుదరదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ (జిపి రెవెన్యూ) గోదావరి వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలపగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ గత సంవత్సరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు వీరికి ఎలా ఇస్తారని ఆయన అన్నారు. దానికి దీనికి సంబంధం లేదని తెలిపారు. పిటిషనర్లు తమ అభ్యర్థనను గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు సమర్పించాలని, పిటిషనర్ల అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని పరిశీలించి మూడు నెలల లోపు తగిన కేటాయింపులు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి తెలిపారు.

## వైకుంఠ ద్వార దర్శనం, తెప్పోత్సవం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 24,** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముక్కోటి వైకుంఠ ద్వార దర్శనం, తెప్పోత్సవం కనులారా వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ముందుగా స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం జరిగే ప్రదేశాలను ఆయన పరిశీలించి స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం వీక్షించడానికి వచ్చే ప్రముఖులకు, వీఐపీలకు, వీవీఐపీల కు, భక్తులకు అందరికీ కనపడేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనం ద్వారా స్వామివారి దర్శనం కాగానే స్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులకు తొక్కిసలాట కాకుండా రెవెన్యూ పోలీస్ శాఖ వారు పగడ్బందీ బందోబస్తు చేయాలని అన్నారు.అనంతరం తెప్పోత్సవం జరుగు ప్రదేశాలను పరిశీలించి ఈ సంవత్సరం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఈ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు మరియు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కల్చర్, వంటకాలు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసే విధంగా ప్రత్యేకంగా స్టాల్స్, కల్చర్ కి సంబంధించిన స్టేజి ఏర్పాటు చేసి ఈ నెల 31 డిసెంబర్ నుండి గిరిజనుల కళా ప్రదర్శనలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ అధికారులకు ఆదేశించారు. స్వామివారి తెప్పోత్సవం జరిగే రోజు భక్తులకు మరియు ప్రముఖుల కు ఇబ్బందులు కలగకుండా వేరు వేరుగా భారీ కేడింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. గోదావరి కరకట్ట ప్రదేశంలో ఏర్పాటు చేసే ప్రత్యేక స్టాల్స్ లో ఆదివాసి కళలకు సంబంధించిన క్రాఫ్ట్స్, ఆదివాసి వంటకాలు, ప్రతి రోజు ఆదివాసులకు సంబంధించిన ట్రైబల్ కల్చర్ ప్రోగ్రాములు వివిధ పాఠశాలల విద్యార్థుల చేత చేయించడం జరుగుతుందని, ఈ జిల్లా యొక్క ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ మంతటికి వ్యాపించడానికి కృషి చేస్తున్నామని అన్నారు.

వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వస్తున్నందున వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించడానికి గోదావరి పరిసరాలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో ట్రైబల్ గ్రామాలలోని పాతకాలపు గుడిసెలు టెంపరరీగా ఏర్పాటుచేసి టూరిస్టులకు సౌకర్యంగా ఉండేలా వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆదివాసి వంటకాలు వారు రుచిచూచేలా ఏర్పాటు లు చేయాలని ఆర్డీవో మరియు ఐకెపి ఏపీఎంకు సూచించారు. స్వామివారి తెప్పోత్సవం వీక్షించడానికి వచ్చే భక్తులు మీ పిల్లలను ఇష్టానుసారంగా వదిలేయకుండా దగ్గర ఉండి పిల్లలకు చూపించి మంచి జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా అధికారులు సూచించిన విధంగా స్వామివారి తెప్పోత్సవం కార్యక్రమం వీక్షించి సంతోషంగా ఇండ్లకు వెళ్లాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి..

ఆధార్ పార్టీ జిల్లా చైర్మన్ కంటే కేశవ్ గౌడ్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుల గణన సమగ్ర సర్వేను పకడ్బందీగా అమలు చేయాలని ఆధార పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ కంట కేశవ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ దమ్మపేట మండలం లో కొందరు సమగ్ర సర్వేను తూతూ మంత్రంగా చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ సర్వేను కొందరు టీచర్లు ఇళ్లకు వెళ్ళకుండా తమకు ఇష్టం వచ్చిన రీతిలో సర్వే చేపట్టి అధికారుల కు అందిస్తున్నారని వివరించారు. తూతూ మంత్రంగా చేపట్టటం వల్ల నిజమైన లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని, అధికారులు దృష్టి సారించి సర్వేను పకడ్బందీగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇళ్లకు వెళ్లకుండా సర్వేలు చేపట్టిన అధికారుల పై, టీచర్ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆధార్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్. వూకే ముత్తయ్య, దోర పూనెం. నరేష్ .. నూప . శ్రీరామ్ పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్**

**డిసెంబర్ 27,28 లలో జరిగే టోకెన్ సమ్మె నోటీసు ని కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేసిన సిఐటియు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,** ఎంతోకాలంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఉద్యమానికి సిద్ధం కావాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటి భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27 28 తేదీలలో నిర్వహించనున్న టోకెన్ సమ్మె నోటీసుని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి అందించారు. ఈ సందర్భంగా ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. అనేక సార్లు సమస్యలను పరిష్కరించాలని పదే పదే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ప్రభుత్వ పెద్దలు స్పందించలేదని ఆరోపించారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో లో కార్మికులకు 18 వేల రూపాయలు ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని,మల్టి పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి విస్మరిచారని ద్వియపట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 17 వ తేదీన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించగా, ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి,వెంటనే అనుమతిని రద్దు చేసారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు లు చేశారని,గృహ నిర్భంధం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులు ఐక్యంగా ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం ఎదిరించి వేలాది మంది కార్మికులతో చలో హైద్రాబాద్ కార్యక్రమం విజయవంతం చేశామని గుర్తు చేశారు. ఇన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 27,28 తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె కు రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ పిలుపునిచ్చారని అన్నారు.టోకెన్ సమ్మె తోనైనా ప్రభుత్వం స్పందించాలని,లేని యెడల జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె కి దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు టోకెన్ సమ్మె నోటీసు ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేశారు.

ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కన్వీనర్ యం.బీ నర్సారెడ్డి,ఉపాధ్యక్షులు బండారు శరత్ బాబు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కాపుల రవి,చెన్నకేశవలు, తదితరులు పాల్గొన్నారు.

# పెనగడపలో పర్యటించిన సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 24,** కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామమును సింగరేణి ప్రభావిత గ్రామంలో గుర్తించి రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్ ఎం సి ఆర్ ఎ పి ) సి ఎస్ ఆర్ ఫండ్స్ తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మంగళవారం) ఎన్.బలరాం, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పెనగడప గ్రామం నందు పర్యటించి సింగరేణి సంస్థ ద్వారా జరిగిన జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను (ప్రభుత్వ పాఠశాల సివిల్ మరమ్మత్తు పనులు ఫర్నిచర్, సిసి రోడ్లు రోడ్డు సైడ్ కాలువలు, రహదారుల వెంబడి సోలార్ లైట్లు, ఆర్.ఓ వాటర్ ప్లాంట్స్, చెత్త తీసుకొనుటకు వాహనాలను వివిధ హరితహారం ద్వారా మొక్కలు నాటిన పనులు) సంబంధిత అధికారులతో వెళ్లి సమీక్షించడం జరిగింది. ఈ అభివృద్ధి పనుల గురించి వెనగడప గ్రామ పంచాయతీరాజ్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.


ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. తదుపరి పెనగడప లోని పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇతర ప్రజా ప్రతినిధులు సింగరేణి అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు అందుకు వారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలకు సంతృప్తి చెందుతున్నామని తెలియజేశారు. తదుపరి పెనగడప గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు మొక్కలు నాటుతూ స్థానికులను సింగరేణి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కనీసం ఇంటికి మూడు చెట్లు పెంచి వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు.



అనంతరం గ్రామస్తులు వారికి అవసరమైన వసతులు అయిన కమ్యూనిటీ హాల్, చెరువల పూడికలు తీయించడం,వెదురు ప్లాంటేషన్, లైబ్రరీ ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మించడం, వైకుంఠధామం లో బోర్ వెల్స్ నిర్మించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వంటి వసతులను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి తెలియజేయడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.బలరాం, ఐఆర్ఎస్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం (సిడిఎన్) ఎస్.కే. సుభాని, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జిఎం (ఎఫ్, ఎ) ఎం. సుబ్బారావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.రమేష్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట. సత్యనారాయణ, మేనేజర్ జికేఓసి ఎం.రామచంద్ర మురళి, జీకేఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వి.మధుకర్, ఐటీ మేనేజర్ కే.శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెనగడప గ్రామ పంచాయతీ రాజ్ కార్యదర్శి ధరావత్ హనుమంతు, స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జగదాంబ, ఉప సర్పంచ్ సంతోష్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి.

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 24,**
జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్ను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కుల ను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యల ను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌర సరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాల జీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ మరియు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుడిసెంబర్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ హాస్పిటల్ యజమాని డాక్టర్. రాఘవేంద్ర గౌడ్ నిఖిత దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ తన వంతు సేవగా కఠోర దీక్షను పాటించే అయ్యప్ప స్వాములకు ఒక పూటైన అన్నప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు అనంతరం గురుస్వాములు ఎల్లంకి మురళి గంగాపురం రాములు ఆధ్వర్యంలో అన్నదాతను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దాసోజు వెంకటాచారి, బల్గురి దేవేందర్ రెడ్డి, దంతూరి స్వామి, బల్గురి నరేష్ రెడ్డి, పసునూరి ఆనంద్ ,తోటశేఖర్, మోటే లింగస్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# స్వీయ పరిపాలన కోసం రూపొందించబడినది పీసా చట్టం : ఎంపీడీవో రామకృష్ణ.

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 24,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పీసా చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పినపాక పంచాయతీ సెక్రటరీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షతన గ్రామ ప్రజల చేత గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996లో పిసా చట్టాన్ని రూపొందించిందని ,దీని ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలలో స్వీయ పరిపాలన, గ్రామ సభల ద్వారా స్వయం పాలనను ప్రోత్సహిస్తుందని, గ్రామస్థాయి ప్రణాళికలు రూపొందించడం, సహజ వనరులపై




సంప్రదాయ హక్కులను గుర్తించే క్రమంలో పీసా చట్టం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలో పంచాయతీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీను, డ్వాక్రా గ్రూప్ మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపుతో.

- మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డిని కించపరిచే విధంగా ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలి.
- టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని. మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. ఆధ్వర్యంలో. పైలశేఖర్ రెడ్డి పై వచ్చిన నిరాధారమైన.వార్త. టీవీ చానల్లో లో వచ్చిన న్యూస్ ను ఖండిస్తూ. మీడియా ద్వారా మాట్లాడుతూ. భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని. వందల కోట్లు నిధులు కేటాయించి. అనేక అభివృద్ధి పనులు చేపట్టిన. గొప్ప వ్యక్తి. మృదు స్వభావుడు. రాజకీయ కక్ష దారులు కొందరు. ఆయనపై ఐటి దాడులు చేయించినా ఐటీ. వాళ్లకు ఎలాంటి ఆధారాలు దొరకక. కడిగిన ముత్యంవలే. క్లీన్ చీట్ తీసుకున్న గొప్ప వ్యక్తి అని. అలాంటి వ్యక్తిపై. ఛానల్ ద్వారా చెడు దుష్ప్రచారం. చేస్తూ. ఆధారాలు లేకున్నా. రాజకీయ కక్ష సాధింపు తో. టీవీ న్యూస్ ఛానల్ వారు కొందరు



కావాలని. పైళ్ల శేఖర్ రెడ్డి వందల కోట్లు దోచుకున్నారని ప్రచారం చేసినారు. వందల ఎకరాలు దోచుకున్నారని ప్రచారం నిర్వహించినారు . పైళ్లా శేఖర్ రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక. భువనగిరి నియోజకవర్గ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా.

అన్ని గ్రూపులలో ఫార్వర్డ్ చేసినారు. ఆధారాలు చూపించాలని. వలిగొండ మండలం టిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎడ్ల నిరంజన్ రెడ్డి. దేగల పాండు .పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్. ఐటిపాముల ప్రభాకర్. బొడిగలింగస్వామి. టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంటీల నరసింహా యాదవ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 24:**
చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంటీల నరసింహ యాదవ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు . వారికి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి పార్టీ కండువా గప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్ చెన్నోజు విజయ చారి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సత్కరించిన

దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్,



**డిసెంబర్ 24 (సి.కె న్యూస్) చేగుంట**
మేడ్చల్ మల్కాజ్ గిరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాదులో శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కుతుబ్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా నాతోపాటు పనిచేసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, రాజిరెడ్డి, పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయుహెచ్ జేఏసీ నూతన లోగో ఆవిష్కరణ:

**లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మంద రంజిత్ కుమార్..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,**
హైదరాబాద్ లోని జేఎన్టీయూ యూనివర్సిటీ లో మంగళవారం నాడు జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మంద రంజిత్ కుమార్ కొత్తగా రూపొందించిన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ లోగో విద్యా విలువలను ప్రతిబింబించేలా, ప్రతి అంశానికి ప్రత్యేకమైన అర్థంతో రూపకల్పన చేయబడిందని వివరించారు. అలాగే ఈ జేఏసీ లోగో కమిటీ లక్ష్యాలను, అభివృద్ధి దిశలో దృక్పథాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుందని, ప్రతి రంగు మరియు రూపకల్పన విద్యా పురోగతికి సూచించేదిగా రూపొందించ బడిందని తెలిపారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొత్తూరు పవన్ కుమార్ తో పాటు రాష్ట్ర జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# తుఫాన్ హెచ్చరికలు.. రైతుల గుండెల్లో అలజడి

- కళ్ళల్లో వరి ధాన్యం.. బిక్కు బిక్కు మంటున్న రైతులు



**సీకే న్యూస్,.పినపాక నియోజకవర్గం డిసెంబర్ 24,** అశ్వాపురం : పైరు అంతా బాగా పండింది. చివరి దశలో వరి నూర్చి అమ్ముకుందామని తరుణంలో తుపాను హెచ్చరికలు దీంతో రైతు గుండెల్లో కలవరం మొదలైంది. మొండికుంట నెల్లిపాక పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. శాతం వచ్చేవరకు ఆరబెట్టడం కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ తరుణంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రభావంతో వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ తెలిపిన కారణంగా అన్నదాతల్లో కలవర పెడుతోంది. మంగళవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో చిరుజల్లు దిగడంతో చేతికి అందిన పంట ఎక్కడ నాశనమైతుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

## యాసంగి పంటకు నీళ్లు వదలాలని ఏ ఈ కి వినతిపత్రం అందజేసిన :-పెబ్బేర్ బిఆర్ఎస్ నాయకులు....



**పెబ్బేరు డిసెంబర్/24 (సి కే న్యూస్ :**ఈ రోజు పెబ్బేరు టౌన్ మరియు ఉమ్మడి మండల అధ్యక్షులు వనం రాములు ,దిలీప్ రెడ్డి ఆధ్వర్యం లో ఏస్ ఈ కి యాసంగి పంటకు నీళ్లు వదలాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం తో రాష్టాన్ని సాధించుకున్నాం. సాధించుకున్న రాష్ట్రం లో నీళ్ల కోసం కన్నీళ్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే హరిఘోస పడతారని కెసిఆర్ అన్నట్లుగానే ఈ ప్రభుత్వం వ్యవహార శైలి ఉంది. అని యాసంగి పంట కొరకు రైతులు నారుమళ్లు వేసుకుమారని, నీళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, నీళ్లు వస్తే నాట్ల కు సిద్ధంగా ఉన్నారని, అసలు నీళ్లు వస్తాయా రావా అనే సందిగ్ధం లో రైతులు ఉన్నారని, వ్యవసాయమే జీవనదారంగా బతుకుతున్న రైతుల కడుపు కొట్టొద్దని బిఆర్ఎస్ డిమాండ్ చేయడం జరిగింది. యాసంగికి సాగునీళ్ళు లేవు అనడం ప్రభుత్వం అసమర్ధత చర్య అని వారు ఎద్దేవ చేశారు. సాగునీరు కోసం,రైతు రుణమాఫీ కోసం,రైతు భరోసా కోసం రైతులు పడుతున్న కష్టాన్ని వర్ణించలేమని, రికార్డ్ స్థాయిలో వర్షాలు పడ్డ ఏడతెరిపిలేని వర్షాలుపడి పై నుండి వరద రావడం వల్ల చాలా దాదాపు 25 టి ఎం సిల నీళ్ళు సముద్రం పాలు అయినాయి అని,ఇరిగేషన్ బోర్డ్ సమావేశం పెట్టకుండా ఒక డిప్యుటీ తో ఎలా ప్రకటన ఇప్పిస్తారని మండిపడ్డారు. ఎక్కడ నీళ్లు ఇస్తే పంటలు పండుతాయో అని భయపడుతున్నారని ఎందుకంటే పండిన పంటలు కొనాల్సివద్దుందని, బోనస్ ఇయ్యాల్సి వస్తు%శీ%దని, ఈ ప్రభుత్వం భయపడుతుందని వారు అన్నారు.మా బిఆర్ఎస్ ప్రభుత్వం లో చివరి గింజవరకు నీళ్లు ఇచ్చుమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీసాయినాథ్, వైస్ చైర్మెన్ కర్రె స్వామి ,సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి సుమతి ,పార్వతి బాబు, వేణు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్ ,విశ్వరూపం, రాజశేఖర్, మధు, సత్యం ,సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, యూత్ అధ్యక్షులు నరేష్ ,మన్యం ,యాదగిరి వడ్డె, శీను ,బాలస్వామి, ఆనంద్ ,వీరస్వామి, రామచంద్రారెడ్డి, శివరాజ్, గోవిందు, శేఖర్చారి, గణేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యేను కలిసిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు....



**శ్రీరంగాపురం మండలం డిసెంబర్/ 24 (సీ కే న్యూస్ )** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వనపర్తి అభివృద్ధి ప్రదాత వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నీ కలిసిన శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ,మరియు శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న ,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి శ్రీరంగాపురం మండలంలో గల కొన్ని సమస్యలను తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే చంద్రశేఖర్, జె రాజు, కే రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా కొనసాగుతున్న అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,**

అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రికెట్ మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ 4 వ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం 3 వ రోజు మిట్టగూడెం లెవన్ వర్సెస్, అశ్వాపురం ఎమ్మార్పీఎస్ లేవెన్ జట్ల మధ్య జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన అశ్వాపురం ఎమ్మార్పీఎస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 49 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన మిట్టగూడెం జట్టు 47 పరుగులు సాధించి ఓటమి పొందింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్ లో అశ్వాపురం ఎమ్మార్పీఎస్ బి జట్టు, కొమ్ముగూడెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో కొమ్ముగూడెం జట్టు నిర్నిత ఓవర్లలో 53 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన అశ్వాపురం ఎమ్మార్పీఎస్ బి జట్టు 54 పరుగులు సాధించి విజయం సాధించింది. అశ్వాపురం ఎమ్మార్పీఎస్ బి జట్టు క్రీడాకారుడు గద్దల బంగారం 12 బంతుల్లో 33 పరుగులు సాధించి ప్రతిభ కనబరిచిన గద్దల బంగారం కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కొమ్ము మహేష్ నాగరాజు, కంచర్ల రవి, అంగోత్ సురేష్, కోల నవీన్, తదితరు పాల్గొన్నారు.

# “ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువార్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను.”


**(సి.కె న్యూస్)**

దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు.” లూకా 2:10,11 బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్ క్రిస్మస్ సందేశాన్ని కులమతాలకు అతీతంగా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.,

2024 సంవత్సరాల క్రితం బెత్లెహేము నగర ఆకాశ వీధుల్లో దేవదూతల గణముల చేత ప్రకటింపబడిన ఆనాటి సుమధుర సువార్తమానము నేటికిని విశ్వమంతటిలో తన భక్తుల ద్వారా ప్రకటింపబడుతూనే ఉందని పేర్కొన్నారు.

ఇంతకీ ఏమిటా సువార్తమానం? దేవుని కుమారుడైన క్రీస్తు యేసు పరలోక వైభవాన్ని విడిచిపెట్టి, రిక్తునిగా జేసుకొని, నరావతారిగా ఈ లోకంలో జన్మించి పాపులైన ప్రతి మానవుని వారి పాపములనుండి రక్షించి, నరక బాధ నుండి తప్పించి పరలోక రాజ్యాన్ని దయచేస్తాడన్నదే ఆ సువార్తమానం.

నేను పాపిని కాదు గదా! నాకు రక్షణ అవసరం ఏమొచ్చింది? అని కొందరు ప్రశ్నిస్తూ ఉంటారు. రక్షణ ఎందుకు అవసరం అయ్యింది అనగా! దేవుని చేత పవిత్రంగా సృష్టింపబడిన ఆదిమానవులగు హవ్వ ఆదాములు దేవుని ఆజ్ఞను మీరి పాపం చేశారు. ఫలితంగా పాపులకై నరక పాత్రులయ్యారు. దేవుని ఉగ్రతకు గురియై దేవుని పవిత్ర సహవాసాన్ని, సన్నిధిని పోగొట్టుకున్నారు. వారి ద్వారా పాపం ఈ లోకంలో ప్రవేశించింది. అనగా “ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణము అందరికి సంప్రాప్తమాయెను” అనే సత్యాన్ని పరిశుద్ధ గ్రంథం బయలు పరుస్తూ వుంది. (రోమా 5:12) అంతేకాదు నీతిమంతుడు లేడు ఒక్కడును లేడని, ఏ బేధమును లేదు అందరూ పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారని వివరిస్తూ ఉంది. (రోమా 3:10,23) పాపమునకు వచ్చు జీతం మరణం, భౌతికంగా మరణించిన తరువాత పాపులందరికి దేవుని చేత తీర్పు తీర్చబడి మరణశిక్ష విధింపబడుతుంది. ఈ మరణశిక్ష నరకంలో వేయబడుట ద్వారా అమలు పరచబడుతుంది. ఈ నిత్య నరకం అగ్నిగంధకముల చేత భాదింపబడే స్థలం. వారి బాధ సంబంధమైన పొగ యుగ యుగములు లేచు స్థలం



(ప్రకటన 14:10,11) ఎందుకనగా అగ్ని ఆరదు పురుగు (ఆత్మ) చావదు” (యెషయా 66:24). ఇంత బాధాకరమైన నరక బాధనుండి రక్షింపబడుటకు మార్గం లేదా? దీనికి సమాధానం కొందరంటారు నరక శిక్షకు పరిష్కార మార్గం – మంచి నడవడిక, ఆచార వ్యవహారాలు, నిష్ట నియామకాలు, ధర్మకార్యాలు, సంఘ సేవ తదితరమైన కార్యాలు చేస్తే సరిపోదా అని. గాని పరిశుద్ధ గ్రంథం ఏమని సెలవిస్తుందంటే “ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు, ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది” (రోమా 3:20). గనుక మన నీతి క్రియలు మనలను పాపంనుండి రక్షించలేవని తేట తెల్లమగుచున్నది. ఈ సందర్భంగా బైబిలు వివరించు మహా సత్యం ఏదనగా “ఎవరి వలన రక్షణ కలుగదు, యేసు క్రీస్తు నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము”.(అపో.కా 4:12) పాపులను రక్షించుటకు జన్మించిన “రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు” (లూకా 2:11) అను ఈ సువార్తమానము సిలువలో కార్యరూపము దాల్చింది”. ఆయన మనందరి అతిక్రమ క్రియలనుబట్టి గాయపరచబడెను. ఆయన పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. యెహోవా మన అందరి దోషములను అతని (యేసు క్రీస్తు) మీద మోపెను. (యెషయా 53:5,6) క్రీస్తు యేసు పాపముల నిమిత్తమై సిలువలో తన పవిత్ర రక్తాన్ని చిందించి, మరణించి, పాతిపెట్టబడి, మరణమును జయించి, మూడవనాడు సమాధినుండి మృత్యుంజయుడై తిరిగి లేచి మనకు రక్షణనిచ్చి మనందరి కొరకై తండ్రితో నిరంతరము విజ్ఞాపన చేయుచున్నాడు.

ఇంతటి గొప్ప రక్షకుడు జన్మించిన దినమే క్రిస్మస్. అయితే క్రీస్తును రక్షకునిగా అంగీకరించే విధమేమనగా

“మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రలనుగా చేయును “ (1యోహాను 1:9) మరియు “ప్రభువైన యేసునందు విస్వసముంచుము అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షింపబడుదురు అని పరిశుద్ధ గ్రంథము సెలవిస్తూ ఉంది.

సహోదరి సహోదరుల్లారా మీరు పాపము నుండి రక్షింపబడవలెనని పరలోకరాజ్యాన్ని స్వతంత్రించుకోవాలని ఆశిస్తున్నారా? నేడే రక్షణ దినం. రండి క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించండి. ఆయన రక్తము ప్రతిపాపము డి మనలను పవిత్రులనుగా జేయును . ఈ క్రిస్మస్ పర్వదినం మీ జీవితంలో నిజమైన రక్షణ దినం కావాలని శాంతి సమాధానములను, ఆశీర్వాదములను బహుమెండుగా క్రీస్తు ద్వారా మీరు పొందాలని కోరుకుంటూ, దేవుని ప్రేమనుబట్టి ఈ మంచి వార్తను మీకు తెలియజేయుచున్నాను.

**వ్యాసకర్త –బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్**

## భారత రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు. ఎంపీ చామల



**సికే న్యూస్ డిసెంబర్ 24 యాదగిరిగుట్ట.**భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా లో అంబెద్కర్ విగ్రహంవద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా హాజరైన లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య.భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి. అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. భారత ప్రజలకు కనిపించే దేవుడు. ప్రజాస్వామ్య భారతదేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కచ్చితంగా భగవంతుడే.అంబేద్కర్ పేరు కాదు కోట్లాది ప్రజల గుండెచప్పుడు.సమాజంలోని అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతికేలా తన జ్ఞానాన్ని దేశానికి అంకితం చేసిన విశ్వజ్ఞాని అంబేద్కర్.

ప్రధాని మోడీకి భారత రాజ్యాంగం పై ఏమాత్రం గౌరవం ఉన్న అమిత్ షాను వెంటనే పదవి నుండి తొలగించాలి.బిజెపి నిజస్వరూపం అమిత్ షా వ్యాఖ్యలతో బయటపడింది.ప్రజల మధ్య,మతాల మధ్య చిచ్చు పెట్టి బీజేపీ రాజకీయ పబ్బం గడుపుతుంది.అమిత్ షా భారత ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పి, అంబేద్కర్ విగ్రహానికి పాద పూజ చేసి రాజకీయాల నుంచి తప్పు కావాలి.

## మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికలు వాయిదా



**సి.కే. న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి డిసెంబర్ 24**

వలిగొండమండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఈనెల 26న జరిగే మత్స్య పరిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు సంఘం సభ్యులకు స్కిల్ టెస్టు చేయకుండా ఎన్నికలు నిర్వహించకూడదని హైకోర్టును ఆశ్రయించగా జీవో నెంబర్ 35618 ప్రకారం నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఎన్నికలు నిలుపుదల చేయుటకు ఏడిపిఓకు యాదాద్రి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తెలిపారు

## సింగరేణి సివిల్ రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ చర్యలు భేష్



**సి కె న్యూస్,, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 24,**

రక్షణ చర్యలను ప్రశంసించిన కొండాపురం హ్యాండ్ లోడింగ్ ప్లాంట్ డీజీఎం మదన్ నాయక్

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్పీ నుండి తోగ్గూడెం రైల్వే స్టేషన్ వరకు సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న వంటి రైల్వే లైన్ పై నిర్వహణ మరియు రక్షణ చర్యలకు సంబంధించి కాంట్రాక్ట్ కార్మికుల పనితీరు బేసిక్ గా ఉందని ఆయన కాంట్రాక్ట్ కార్మికులకు కితాబిచ్చారు మంగళవారం నాడు ఆయన సింగరేణి 55 వ రక్షణ పక్షోత్వాల సందర్భంగా రైల్వే ట్రాక్ లైన్ సందర్శించాడు గత నెల రోజులుగా లైన్ పై కార్మికులు చేస్తున్న పనిని గమనించి వారిలో రక్షణతో కూడుకున్న విధివిధానాలను గుర్తించి 32 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి జి నాగేశ్వరరావుకు బెస్ట్ వర్కర్స్ అవార్డు జ్ఞాపికని రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు అందజేశారు ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులు ప్రోత్సహిస్తున్న జిఎం దుర్గం రామచందర్ కి సివిల్ ఏజీఎం ధనసరి వెంకటేశ్వర్లు కి కె సి ఎస్ పి డి జి ఎం మదన్ నాయక్ కి ఇంజనీర్ సందీప్ కి సివిల్ సూపర్వైజర్లకు ధన్యవాదాలు తెలిపారు వారు అందిస్తున్న స్పూర్తి తోటి మరింత కృషితో పని చేయుటకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రైల్వే ట్రాక్ మేట్ ఏ మంగీలాల్, లైన్ మెన్ జి శ్రీనివాస్, గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, వి శంకర్ నాయక్ ఐ గోపి, కే నాగరాజు ఎం వెంకటేశ్వర్లు, కే శ్రీను, వై శంకర్ తదితరులు పాల్గొన్నారు

# నేను ప్రజల కోసమే పనిచేశా...

### నాపై అసత్య ప్రచారాలు మానుకోవాలి...
### మహిళా సమాఖ్య పేరుతో అక్కల జ్యోతి తిన్న డబ్బులు రికవరీ చేపిస్తాం...
### కౌన్సిలర్ అక్కమ్మ

**పెబ్బేరు డిసెంబర్24 (సి కే న్యూస్)**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న మహిళ సంఘం భవనం కూల్చలేదని రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ తెలియజేశారు.నాపై అసత్య ప్రచారాలు మానుకోవాలని లేకపోతే నీకు తగిన బుద్ధి చెప్తామని కౌన్సిలర్ అక్కమ్మ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆమె మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బీఆర్ఎస్ నాయకులను కొంతమంది మహిళా సంఘం నాయకురాలతో కలసి నన్ను అరెస్టు చేపించాలని తపన పడుతున్నారని,అది మీకు సాధ్యం కాదని ఆమె తెలియజేశారు. గత ప్రభుత్వంలో మహిళా సంఘం పేరు చెప్పుకొని మీరు చేసిన అరాచకాలు అక్కల జ్యోతి ఐకెపి కేంద్రంలో వడ్లకు అక్కడ జ్యోతి 24 లక్షల కమిషన్ వస్తే 12 లక్షలు మాత్రమే మండల మహిళా సమాఖ్య కు రాసి ఇచ్చారని మిగతా 12 లక్షలు లెక్కలు చూపించలేదని పార్టీ లెక్కలు మీ దగ్గర రికవరీ చేపిస్తామని అక్కల జ్యోతి కి సవాల్ విసిరారు. నీవు చేసిన అరాచకాలు పెబ్బేరు పట్టణ ప్రజలకు తెలుసునని,ఆ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి మాత్రమే మీరు ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆశీస్సులతో పట్టణ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్నానని మీలాగా అన్యాక్రాంతమైన భూములు లాక్కోలేదని, మహిళా సమైక్య భవనంకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా రోడ్డు నిర్మాణం పనులు జరగాలని వారు సూచించడంతోనే ఆ యొక్క బిల్డింగ్ ముందు ఉన్నటువంటి వరండాలు మాత్రమే తొలగించామని ఆమె తెలియజేశారు.నేను చేసింది ప్రజల కోసమేనని,నిత్యం బాటసారుల కోసం రహదారి ఏర్పాటు భవనం ముందు ఉన్న “బాల్కనీ” మాత్రమే తీసివేశానని ఆమె తెలియజేశారు.అర్ధరాత్రి బిఆర్ఎస్ నాయకులాగా ప్రకృతి సంపదను కూల్చలేదని,నేను తప్పు చేశానో... బిఆర్ఎస్ నాయకులు తప్పు చేశారో... పెబ్బేరు చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చర్చకు రెడీయా అంటూ ఆమె బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.బిఆర్ఎస్ నాయకులు కావాలని మహిళా సంఘం నాయకురాలను రెచ్చగొట్టి నాపై ప్రెస్ మీట్ పెట్టిస్తున్నారని పెబ్బేరు రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ ఆరోపించారు.



# జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం "50 వ" ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయండి

- డిసెంబర్ 26, 27 తేదీల్లో భద్రాచలంలో రెండు తెలుగు రాష్ట్రాల సెమినార్....
- గిరిజన అభ్యుదయ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 24,** ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం 1974 లో ఏర్పడిన జాతీయ ఆదివాసి గిరిజన సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను డిసెంబర్ 26, 27 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనునట్లు పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం %శ% రోడ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది గిరిజన అభ్యుదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ప్రజల్లో చైతన్య%శీ% ఏర్పడ్డాయని దాని ఫలితంగానే జీవో 3 ద్వారా వందలాది, వేలాది మంది ఉద్యోగాలు పొందారని, అదే విధంగా భూ బదలాయింపు నిషేధ చట్టాలైన 1/59, 1/70, అటవి హక్కుల గుర్తింపు చట్టం - 2006, %ూజుూూ% చట్టం ద్వారా ఆదివాసులు లబ్ధి పొందాలని ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆదివాసులు మెరుగైన అభివృద్ధి కోసం తోడ్పాలని అలాగే గిరిజన ఇసుక సొసైటీల పై జరుగుతున్న అన్యాయాలపై, %దీూూ% భూ నిర్వాసితులకు, సీతారామ ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టుల భూ నిర్వాసితుల పై జరిగిన అన్యాయంపై చర్చ సమావేశం కలదు కావునా ఈ సమావేశానికి ఆదివాసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని డిసెంబర్ 26, 27 తేదీల్లో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని కోరుతున్నాం

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా" అనసూయ సీతక్క గారు, మరియు అతిధులుగా ఆదివాసి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఇచ్చేయనున్నారుఈ కార్యక్రమంలో...
జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం
భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వజ్జ నరసింహారావు దొర, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర,
భద్రాచలం డివిజన్ నాయకులు సోయం శుక్రామ్
పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ చీరల పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి :** మండలంలోని రాయగూడెం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కు ముస్తాబవుతున్న గ్రామంలోని పలు చర్చిలను సందర్శించారు. కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నంబూరి నరేందర్, కోసూరి రాజాబాబు, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అరెకట్ల గురవయ్య, తీగ రమణయ్య, బైరు లక్ష్మి నారాయణ, బోయిన గురవయ్య, సీత్యా నాయక్, సూరేపల్లి రవి, భూషయ్య, జంగం లక్ష్మి నారాయణ, అనంతు కాశయ్య, కట్టెకోల నాగార్జున, బాలాజీ, మరికంటి రమేష్, దుర్గ రెడ్డి, ఏటుకూరి చిన్న పుల్లయ్య, ఎనికే జానకి రామయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు..- %జుఇ.మీూూ ణతీ%.బాణోతు చంద్రావతి..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ %మీూూ ణతీ%. బాణోత్ చంద్రావతి శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు దైవ జనుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు. తన ప్రాణ త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశం ఇచ్చారని, ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించారని ఆయన గుర్తుచేశారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, కరుణ విలువలు ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ఏసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని, ఈక్రిస్మస్ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్లు అందరికీ ధన్యవాదాలు



మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం పురపాలక సంఘం కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ శ్రీ కౌకుట్ల చంద్రా రెడ్డి గారి అధ్యక్షతన సాదరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులకు గాను 2 కోట్ల 30 లక్షలకు సిసి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఇతర పనులకు తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ కౌకుట్ల చంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో నాగారం మున్సిపాలిటీకి అన్ని రంగాలలో అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ .బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ శ్రీ .ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** ఏఐసీసీ ఆదేశానుసారం అలాగే రాష్ట్ర పిసిసి ఆదేశాను కలెక్టరేట్లో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈరోజు మేడ్చల్ జిల్లాలోని. మేడ్చల్,మల్కాజ్గిరిబికుత్బుల్లాపూర్-కూకట్పల్లి-ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జిలతో కలిసి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారికి హరివర్ధన్ రెడ్డి గారి చేతుల మీదుగా వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురించి మాట్లాడే అర్హత అమిత్ షా గారికి అలాగే బిజెపి పార్టీకి లేదని తెలియజేశారు దేశంలో అంబేద్కర్ గారి రాజ్యాంగం కాదని బిజెపి సొంత రాజ్యాంగాన్ని సృష్టించేందుకే అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పార్లమెంట్ సాక్షిగా ఇలాంటి వ్యాఖ్యలు సరికావని భారత దేశ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని అలాగే వెంటనే రాజీనామా చేయవలసిందిగా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసి మీడియా సమక్షంలో మాట్లాడడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారితో పాటు మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టిపిసిసి కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మహిళా కార్యదర్శి సరిత, జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని ఏ బ్లాక్ బి బ్లాక్ కార్పొరేషన్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మండల మున్సిపల్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంస్థ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలి....

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, డిసెంబర్ 24:** కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు.

దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ- సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు.



డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోనీ 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు తెలిపారు.

# రైతుల సంక్షేమానికే రేవంత్ రెడ్డి పెద్ద పీట.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,** రైతుల సంక్షేమానికే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిలి పెద్ద పీట వేస్తున్నారని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా పరిధిలోని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో డి సి ఎం ఎస్ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం లోని తేమశాతాన్ని, తూకం, తూర్పారపట్టే విధానాలను పరిశీలించారు. తుఫాన్ దృష్ట్యా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ వెన్నెపూసల సీతారాములు తో పాటు పాలక వర్గం సభ్యులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనసాగిస్తున్నదన్నారు. ఒకే దఫా 2 లక్షల రుణ మాఫీకి రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500రూ"లు ఇస్తున్నదన్నారు. త్వరలోనే రైతు భరోసా కార్యక్రమాన్ని చేపట్టబోతున్నదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొత్వాల అన్నారు.

కొత్వాల ను సన్మానించిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్
నేలకొండపల్లి మార్కెట్ యార్డు ను సందర్శించిన కొత్వాల ను ఎ. ఎం. సి చైర్మన్ వెన్నెపూసల సీతారాములు శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి ఎ. ఎం. సి చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, కార్యదర్శి ఎన్. నాగేశ్వరి, డి సి ఎం ఎస్ డైరెక్టర్, మైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగుబంటి శ్రీనివాసరావు, డి సి ఎం ఎస్ బిజినెస్ మేనేజర్ కె. సందీప్, రాంచంద్రాపురం సొసైటీ చైర్మన్ గుడవెల్లి రాంబ్రహ్మం, బోదులబండ సొసైటీ చైర్మన్ అనంత కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేజీబివి టిచర్ల సమస్యలు పరిష్కరించి టిచర్ల ను విధుల్లో కి తీసుకు రావాలి.

- తరగతి గదుల్లో టిచర్ల లేక క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు ఆందోళన.
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు డిమాండ్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 24,** కస్తూర్బా గాంధీ హాస్టల్లో పని చేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించి వారిని వెంటనే వీధిలోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు దిగడంతో కేజీబివి లో విద్యాను బోధించేవారు కరువయ్యారని అన్నారు. చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. కేజీబీవీ లో పనిచేసే డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు భోజనం సరిగా లేక విద్యార్థునీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 14 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టేకులపల్లి నాయకులు బాదావత్ ఉదయ్. సింధు మౌనిక సుధ ప్రవల్లిక మధు కల్యాణి ,విద్యార్థినీలు విద్యార్థుల పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 24,** క్రైస్తవ కుటుంబాలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ధనిక తరతమ్యంలో కుండా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.
యేసు క్రీస్తు చూపుని శాంతి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలిగితే సమాజంలో శాంతిని నెలకొల్పినవారమవుతామని, ప్రజా స్వామ్య భారత దేశంలో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని చాటాలని వారు కోరారు.

## మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికలు వాయిదా



వలిగొండ సీకే న్యూస్ వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఈనెల 26న జరిగే మత్స్య పరిశ్రామిక సహకార ఎన్నికలు సంఘం సభ్యులకు స్కిల్ టెస్టు చేయకుండా ఎన్నికలు నిర్వహించకూడదని హైకోర్టును ఆశ్రయించగా జీవో నెంబర్ 35618 ప్రకారం నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఎన్నికలు నిలుపుదల చేయుటకు ఏడిపిఓకు యాదాద్రి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తెలిపారు.

## రైతు కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఉపాధి హామీ పథకంతో
- సంబంధం లేకుండా
- ప్రతి పేద వ్యవసాయ కూలికి భరోసా ఇవ్వాలి..
- ఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారము పేదలకు పథకాలు అందించాలి..
- మాజీ శాసనా సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట :సీకే న్యూస్ 100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తిచేసిన



వ్యవసాయ కూలీలకే ఆర్థిక భరోసా కింద పన్నెండు వేల రూపాయలు ఇస్తామనడం మోసం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏట 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి లింకు పెట్టడం ఏంటి సంవత్సర కాలంలో వంద రోజులు పూర్తిచేసిన ఉపాధి కూలీ ఒకటి రెండు శాతం మాత్రమే గ్రామాల్లో ఉంటారు మిగతా కూలీలకు మొండి చెయేనా ఒకటి రెండు ఎకరాల లోపు ఉన్న సన్న చిన్న కారు రైతులకు జాబు కార్డు ఉన్న అనహరులుగా చేసే కుట్ర ఉద్యమ నాయకుడు కెసిఆర్ చెప్పిన విధంగా వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి వ్యవసాయ కూలికి ఆంక్షలు లేకుండా ప్రతి ఏటా 12 వేల ఆర్థిక సహాయం చేయాలి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసిన ఉపాధి కూలికి మాత్రమే 12 వేల ఆర్థిక సహాయం అందచేస్తామని ఆంక్షలు పెట్టడం మోసపూరితం తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట నుండి ఆ పైగా ఎంతో కొంత వ్యవసాయ భూమిని కలిగిన సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉంటారు తమ భూమిలో పనిచేసుకొని మిగిలిన రోజులలో ఉపాధి పనులకు పోతూ జీవనం కొనసాగిస్తారు ఇలాంటి క్రమంలో అట్టి కుటుంబం 100 రోజుల పని దినాలు ఎలా పూర్తి చేస్తారు. ఉపాధి హామీ పనులు జరిగిన గడిచిన సంవత్సర కాలంలో ఏ గ్రామం లో పరిశీలించిన రెండు శాతం కు మించి వంద రోజుల పని దినాలు పూర్తిచేసిన కూలీలు లేరు ఇలాంటి ఆంక్షలు పెట్టి కొద్దో గొప్ప వ్యవసాయ భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఈ పథకానికి అనర్హులని చేసే కుట్ర రేవంత్ ప్రభుత్వం చేస్తుంది. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ఉంటే ఆ రైతు తన సొంత భూమిలో పనిచేసుకున్న కూలి దినాలు పరిగణంలోకి తీసుకునేది.కావున వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి లేదా జాబు కార్డు కలిగిన ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందించాలి. వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు సన్నాలు పండించిన వారికే బోనస్ అని చెప్పి రైతాంగాన్ని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను కూడా మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు అయ్యేవరకు బిఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని అడుగడుగున ఎండగడతామని హెచ్చరిస్తున్నాం

# యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

**మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :- వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గోన్నారు.

ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహిస్తున్న రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# గ్రామ అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి...





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రఘునాథపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 24:
గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
మంగళవారం మంత్రి, రఘునాథపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.
ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.
గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు.
కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు.
కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు.
ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అవమానించినకేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నీ తక్షణమే అరెస్టు చేయాలి..





- చిన్న తుండ్ల గ్రామంలో నిరసన ర్యాలీ....

సికె న్యూస్ ప్రతినిధి శాఖ మంత్రి అమిత్ షా పై చట్టపరంగా చర్య తీసుకోవాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సామర్థ్య జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించా రు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దీన్ని సుప్రీం కోర్టు సుమోట గా తీసుకోవాలని డిమాండ్ చేశారు.
అజ్ఞానం -భయానికిభయం -విద్వేషానికి విద్వేషం- హింస కి దారి తీస్తుందనీ అన్నారు.ఒక తాత్వికవేత్త చెప్పిన మాటలివి. ద్వేషం, విద్వేషం మనిషిని మరింత బలహీనున్ని చేస్తాయి. అయితే అవి ఒక సామరస్య వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. ఏదైనా ఒక విషయం మీద భిన్నాభిప్రాయాలు ఉన్నా, ఎవరైనా తమకు ప్రత్యర్థులని తెలిసినా, అవి తమ ప్రయాణంలో అడ్డంకిగా ఉన్నాయని గమనించినా వాటిని విస్తృతమైన చర్చల ద్వారా, వివేచనతో కూడిన ఆచరణ ద్వారా పరిష్కారం చేసుకోవాలని గౌతమ బుద్ధుడతో సహా చాలా మంది దార్శనికులు ప్రబోధించారు.సరిగ్గా ఇదే మన భారత హెూం మంత్రి అమిత్ షాకు వర్తిస్తుంది కారణాలు ఏమైనా, ఆయన ఒక విద్వేషపు మనస్తత్వంతో బాబా సాహెబ్ అంబేద్కర్ మీద విరుచుకుపడ్డారు. అవహేళన చేశారు. ఆయన ప్రసంగం చూసిన ఎవ్వరికైనా అది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. లేదంటే ఒక ఆరు సార్లు అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అంటూ ఊగిపోవాల్సిన అవసరం లేదు. ఆయన చెప్పినట్లుగా అంబేద్కర్‌కు బదులుగా దేవున్ని స్మరించాలనుకుంటే ఆయన ఆ పని చేయవచ్చు. ఆయన అనుచరులకు ఆదేశాలు ఇవ్వవచ్చు. తప్పేమీ లేదు. ఇంకొక విషయం, ఆయనకు ఇష్టం లేకుంటే అంబేద్కర్ పేరును ఉచ్చరించవద్దు. కానీ అవహేళన చేయకూడదు. అవమానించకూడదు.పైగా తాను అంబేద్కర్‌ను అవమానించలేదని కాంగ్రెస్ వాళ్ళను మాత్రమే విమర్శించానని చెప్పుకుంటున్నారు. ఆయన తరపున ఆ పార్టీ నాయకులు పోటీలుపడి అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు.
ఇక విషయానికి వస్తే బాబా సాహెబ్ అంబేద్కర్ ఎవరైనా ఎందుకు స్మరిస్తున్నారు? దానికి కారణాలున్నాయి. భారత దేశంలో ఉన్న వివిధ వర్గాల, కులాల ప్రజల రక్షణకు, సంక్షేమానికి ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలు, సాగించిన ఉద్యమాలు, రూపొందించిన చట్టాలు దోహదపడ్డాయి. అన్నింటికి మించి ఈ దేశంలో ప్రజాస్వామ్యం ద్వారా కొనసాగుతున్న సామరస్య పూర్వకమైన జీవనం కూడా ఆయన రచించిన రాజ్యాంగ ఫలితమే. దేశంలో ఏ రంగంలో సంక్షోభం తలెత్తిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు మార్గం చూపుతున్నాయి. కులం, ప్రాంతం, మతం, భాష సమస్యలైతేనేమి, మహిళల ఆదివాసీల, దళితుల హక్కులైతేనేమి అన్నింటికీ బాబా సాహెబ్ రాజ్యాంగంలో కట్టుదిట్టమైన రక్షణలు కల్పించారు. అందువల్ల అన్ని వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఒక మహనీయుడిగా, హక్కుల రక్షణ ప్రదాతగా భావిస్తున్నారు. అమిత్ షా అన్నట్టు దేవుడికి, బాబా సాహెబ్ అంబేద్కర్‌కు పోటీ పెట్టాల్సిన అవసరం లేదు. దేవుడి మీద ఎవరి విశ్వాసం వారిది. దేవున్ని విశ్వసించే వాళ్ళు కూడా బాబాసాహెబ్ అంబేద్కర్‌ను గౌరవిస్తున్నారు. ఇది సత్యం.
ఇంకొక విషయం అమిత్ షా అవహేళన చేసినంత మాత్రన బాబాసాహెబ్ అంబేద్కర్ మీద గౌరవం తగ్గదు. అది మరింత పెరుగుతుందే కానీ తరగదు. అమిత్ షా కానీ, ఆయన పార్టీ నాయకులు కానీ అందరికంటే ఎక్కువగా బాబాసాహెబ్ అంబేద్కర్‌ను స్మరించాలి. దేశ ప్రజలందరికీ సంక్షేమం, ప్రజాస్వామ్య ఫలాలు అందించే ఒక గొప్ప రాజ్యాంగం అందించి, ఇక్కడ మనం క్షేమంగా ఉన్నాం, ఉంటాం అనే ఒక విశ్వాసాన్ని కలిగించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్‌ది. అందువల్ల ప్రజల శాంతియుత పద్ధతిలో ప్రజాస్వామ్య విధానంలో జీవనం సాగించడానికి అలవాటుపడ్డారు. సంక్షేమ రాజ్యాంగం కాకుండా, నియంతృత్వ రాజ్యాంగం తెచ్చి ఉంటే, ఒక కులానికి, మతానికి పెద్ద పీట వేసే రాజ్యాంగం వచ్చి ఉంటే ఈ దేశం అంతర్గత కలహాలతో నిత్యం తిరుగుబాట్లతో అల్లాడిపోయేది. ఈ రెండు కారణాల రీత్యా బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి, భారత జాతికి రక్షకుడు. ఆయనను అవహేళన చేయడమంటే, సూర్యుని మీద ఉమ్మేయడం లాంటిది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్.. అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మస్కు చరణ్ ప్రధాన కార్యదర్శి మస్కు రవీందర్ ఈ వై ఎఫ్ ఐ గ్రామ అధ్యక్షులు మస్కు రుపేందర్, ఎస్ఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు గోపిక సదానందం. సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మస్క్ మహేందర్, సిపిఎం పార్టీ కార్యదర్శి మస్క్ భగత్, మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మస్కు అరుణ పార్టీ సభ్యురాలు మస్కు మరియా మాధవి అంబేద్కర్ సంఘం సభ్యులు మాస్క్ అనిల్ కుమార్, బొర్రా భూషణ్, కాంట్రాక్టర్ బెల్దే పాండయ్య , సిఐటియు కార్మికులు సామర్థ్య నరసింహ, మస్కు రాజు, కొనింటి భిక్షపతి, నాగని వెంకటయ్య , గాజుల సువర్ణ ,నందిగామ దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
25 డిసెంబర్ 2024
cknews@gmail.com



Follow: @cknews

రుహీ సింగ్ యొక్క నక్షత్ర ఫోటోషూట్



# ఆ బ్యూటీకి చాన్స్ ఇవ్వని పాన్ ఇండియా హిట్ ఇది!

'కేజీఎఫ్' రెండు భాగాలు పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించాయో తెలిసిందే. ఆ సినిమాతో యశ్ పెద్ద స్టార అయిపోయాడు. దర్శకుడు పాన్ ఇండియాలో అవకాశాలు క్యూ కడుతున్నాయి. అదీ వందల కోట్ల రూపాయల సినిమాలు నిర్మించే అవకాశాలు వస్తున్నాయి. మిగతా టెక్నికల్ టీమ్ కి అన్ని భాషల్లోనూ ఛాన్సులొస్తున్నాయి. అగ్ర దర్శక-నిర్మాతలు అవకాశాలు కల్పిస్తున్నారు.



మరి అందులో నటించిన హీరోయిన్ శ్రీనిధి పరిస్థితి ఏంటి? అంటే! ఆమె కెరీర్ కేవలం ఆ సినిమా వరకే పరిమితం అయినట్లు కనిపిస్తోంది. కేజీఎఫ్ హిట్ తర్వాత అమ్మడు విక్రమ్ హీరోగా నటించిన కోబ్రాలో నటించింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా దారుణమైన ఫలితాలు సాధించింది. ఈ సినిమా గతేడాది ఆగస్టు లో రిలీజ్ అయింది. అంటే ఏడాది సమీపిస్తుంది. మరి శ్రీనిధి పరిస్థితి ఏంటి? అంటే ఇప్పటివరకూ మళ్లీ మరో సినిమాలో నటించే ఛాన్స్ రాలేదు. వైఫల్యం కారణంగా ఛాన్స్ రాలేదంటే? పర్వాలేదు. కానీ 'కేజీఎఫ్' లాంటి సక్సెస్ ఉన్నా హీరోయిన్ గా బిజీ కాకపోవడం మాత్రం ఆశ్చర్యకరమైన అంశమే. ఇది నిజంగా అమ్మడి బ్యాడ్ లక్ అనే అనాలి. ఎలాంటి విజయమాలు లేకుండానే చాలా మంది ఛాన్సులందుకుంటున్నారు. ఏదో భాషలో ఏదో సినిమా చేస్తూ కెరీర్ ని ముందుకు తీసుకెళ్తున్నారు. కానీ శ్రీనిధి మాత్రం అలా ప్లాన్ చేసుకున్నట్లు కనిపించలేదు. అవకాశాలు వస్తే చేయడం లేకపోతే లేదు అన్నట్లే వైఖరి కనిపిస్తోంది. సోషల్ మీడియాలో కూడా పెద్దగా కనిపించదు. గ్లామర్ అప్పీరియన్స్ కి తొలి నుంచి దూరమే. 'కేజీఎఫ్' లోనూ అమ్మడు డీసెంట్ గానే కనిపించింది. 'కోబ్రా'లోనూ అలాగే కనిపించింది. ఆరంకగా గ్లామర్ పాత్రలకు శ్రీనిధి దూరమని తెలుసతోంది. అయితే ఇదే నిబంధన అమ్మడిని రేసులో వెనక్కి నెట్టినట్లు చెప్పొచ్చు.

# హాట్ ఫోజులతో నభా విరహావేదన..!

కన్నడ బ్యూటీ నభా నటేష్ ని స్పెషల్ గా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆమె తన అందాలతో ఎప్పుడో అందరి మనసులను దోచేసింది. మోడల్ గా కెరీర్ మొదలుపెట్టిన ఈ బ్యూటీ చాలా తక్కువ కాలంలోనే హీరోయిన్ గా గుర్తింపు సాధిం చింది. కన్నడలో వరస ఆఫర్లు రావడంతో ఈ బ్యూటీ పై టాలీవుడ్ దర్శకుల కన్ను పడింది. ఇంకేముంది నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమై అందరి దృష్టి ఆకర్షించింది. ఆ తర్వాత వరసగా ఆఫర్లు క్యూ కట్టాయి. ఇస్మార్ట్ శంకర్ లో అయి తే అదరగొట్టేసింది. అందం నటన విషయంలో తనకు తిరుగలేదని నిరూపించుకుంది. ఆ మూవీలో తన లోని గ్లామర్ డోస్ ని పరిచయం చేసింది. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో బ్యూటీ ఆఫర్లు క్యూ కట్టినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. అవకాశాలు తగ్గిపోయాయి. రావడానికి కొన్ని ఛాన్సులు వచ్చాయి కానీ పెద్దగా క్లిక్ అవ్వలేదు. అయినా ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన అభిమానులను అలరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆమె చేసిన హాట్ ఫోటో షూట్ చూసి అందరూ నోరెళ్ల పెడుతున్నారు. నభాలో ఇంత హాట్ యాంగిల్ దాగి ఉందా అని ఆశ్చర్యపోతున్నారు. బ్లాక్ కలర్ డ్రెస్ లో ఆమె చూపుతిప్పుకోనివ్వడం లేదు. మైండ్ బ్లాక్ ఫోజులతో పిచ్చెక్కిస్తోంది. ముఖ్యంగా ఓ ఫోటోలో అయితే విరహ వేదన పడుతున్నట్లే ఉంది. ఈ ఫోటోలు ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుం టున్నాయి. ఆమె ఫోటోలను చూసి హాట్ నెస్ ఓవర్ లోడెడ్ బ్యూటీ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



# చిరు-పవన్ తర్వాత.. ఆ ఘనత దేవరకొండ సోదరుదలదే..



ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలు వస్తుంటాయి పోతుంటాయి. కానీ అందులో కొన్ని చిత్రాలు మాత్రమే ఎప్పటికీ నిలిచిపోతాయి. మనసును హత్తుకుని ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఇప్పుడు 'బేబీ' సినిమా కూడా అదే కోవాకు చెందేలా అనిపిస్తోంది. ఎక్కడ చూసిన అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారు. ఏ నోట విన్నా కూడా ఈ చిత్రం పేరే వినిపిస్తోంది. ముఖ్యంగా యూత్ ఆడియెన్స్ అయితే ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయిపోయారు. అలాగే వసూళ్ల పరంగానూ బాక్సాఫీస్ ముందు మంచి కలెక్షన్స్ అందుకుంటోంది చిత్రం. నటుడిగా హీరోగా నిలుదొక్కుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్న ఆనంద దేవరకొండను.. ఈ ఒక్క చిత్రం ఎప్పటికీ గుర్తుండిపోయే భారీ సక్సెస్ ను ఇచ్చింది. పైగా ఇదే అతనికి తొలి విజయం కూడా. భవిష్యత్ లో అతడు మరిన్ని మంచి సినిమాల్లో నటించేందుకు ఓ మంచి ప్లాట్ ఫామ్ దొరికినట్టైంది. మరో విషయమేమిటంటే.. ఇండస్ట్రీలో ఇప్పటికే ఎంతో మంది బ్రదర్స్ హీరోలుగా రాణిస్తూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. కానీ వారిలో చాలా మంద సక్సెస్ ట్రాక్ మీద నడవట్లేదు. ఇద్దరిలో ఎవరో ఒకరు మాత్రమే బ్లాక్ బాస్టర్ హిట్స్ అందుకుని కెరీర్ లో దూసుకెళ్తున్నారు. మరొకరు అడపాదడపా చిత్రాలు చేసుకుంటూ చిన్న చిన్న విజయాలను నమోదు చేసుకుంటున్నారు. అయితే ఈ విషయంలో మెగా ఫ్యామిలీ మాత్రం భిన్నమనే చెప్పాలి. ఎందుకంటే హీరోలుగా సక్సెస్ అయిన బ్రదర్స్ ఆ కుటుంబం నుంచి మాత్రమే ఉన్నారు. ఒకరు మెగాస్టార్ ఇంకొకరు పవర్ స్టార్. కెరీర్ లో ఎన్నో బ్లాక్ బాస్టర్ హిట్స్ అందుకుని ఏ హీరోకు లేనంత భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్నారు. చిరు కెరీర్ లో ఎన్నో ఇండస్ట్రీ హిట్ లు బ్లాక్ బాస్టర్ హిట్లు కల్ట్ క్లాసిక్ హిట్లు చాలానే ఉన్నాయి. 'రుద్రవీణ' 'ఖైదీ' 'గ్యాంగ్ లీడర్' 'జగదీక వీరుడు అతిలోక సుందరి'.. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టే ఉంది. వీటిలో 'ఖైది'.. చిరు కెరీర్ కు భారీ టర్నింగ్ పాయింట్. ఆయన్ను ఓ మంచి స్థాయిలో నిలబెట్టింది. దీంతో ఆయన తిరుగులేని హీరోగా ఎదిగారు. అలానే పవన్ కెరీర్ లోనూ 'ఖుషి' 'బద్రి' 'తమ్ముడు' ఇలా ఎన్నో కల్ట్ క్లాసిక్ హిట్స్ ఉన్నాయి. వీటిలో 'ఖుషి'.. పవన్ కెరీర్ కు పెద్ద ప్లస్. ఇప్పటికీ ఈ చిత్రం గురించి అంతా మట్లాడుకుంటూనే ఉంటారు. పాటలు కూడా సెన్సేషనల్ హిట్ అయ్యాయి. అలా ఒకే ఫ్యామిలీ నుంచి ఇద్దరు అన్నదమ్ములు హీరోలుగా భారీ సక్సెస్ ను అందుకున్నది ఇప్పటివరకు వీరిద్దరు మాత్రమే అని చెప్పొచ్చు.